www.aksharadarbar.com
శనివారం 24, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :171 | పేజీలు : 05 | వెల : 05

మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

- 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలు రూపొందించాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్ నగర అభివృద్ధిపై కుడా అధికారులతో సమీక్ష

03

కాటారంలో ప్రయివేట్ హాస్పిటల్ దందా..

- అమాయకుల ప్రాణాలతో వ్యాపారం
- ప్రజలను నిలువునా దోచుకుంటున్న యాజమాన్యాలు
- ఆస్పత్రికి దేవుడి పేరు.. వ్యవహరించేది రాక్షస తీరు

02

N కన్వెన్షన్ కూల్చివేత

- హీరో అక్కినేని నాగార్జునకు హైడ్రా షాక్
- భారీ బందోబస్తు మధ్య నిర్మాణాలు నేలమట్టం..
- కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- నా ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నంచేశారంటూ నాగార్జున ట్వీట్
- తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన ఘటన

జీహెచ్ఎంసీ పరిధిలోని అక్రమ కట్టడాలు, చెరువుల కబ్జాలపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా.. మాదాపూర్‌లోని సినీ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేవేయడం సంచలనంగా మారింది. భారీ బందోబస్తు మధ్య ఉదయం నుంచే బుల్డోజర్‌లతో కూల్చివేత పనులు చేపట్టారు. మొత్తం 10 ఎకరాల్లో ఎన్ కన్వెక్షన్ నిర్మాణం చేపట్టారు. 29 ఎకరాల్లో ఉన్న తమ్మిడి కుంట చెరువును ఆక్రమించి ఈ కన్వెన్షన్ నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. చెరువును కబ్జా చేసి 3 ఎకరాల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం చేపట్టినట్లు హైడ్రాకు ఫిర్యాదు అందింది. ఎఫ్టీఎల్ (ఫుల్ టాంక్ లెవల్), బఫర్ జోన్‌లో ఉండటంతో ఈ కన్వెన్షన్ కూల్చివేతను అధికారులు చేపట్టారు.

– అక్షరదర్బార్, హైదరాబాద్

04



అక్కడ కూల్చివేతలు ఇక్కడ ప్రకంపనలు !

అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న సర్కార్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ కట్టడాలు, చెరువుల కబ్జాలపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కొరడా ఝుళిపిస్తుండటం చారిత్రక వరంగల్ మహానగరంలో ప్రకంపనలు రేపుతుంది. చెరువులు కబ్జాచేసి నిర్మించిన భారీ భవంతులు, విల్లాలు, కన్వెన్షన్ సెంటర్లపై హైడ్రా సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఎంతటి వారైనా వదిలేది లేదంటూ కొన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తుండటంతో ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుడుతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రయోగం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. ఈక్రమంలోనే హైదరాబాద్ తరహాలోనే రెండో పెద్ద నగరమైన ఓరుగల్లులోనూ అక్రమ కట్టడాలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వరంగల్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ (డబ్ల్యూడీఆర్ఏ) వాడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తునట్లు సమాచారం. జీడబ్ల్యూఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తాజాగా చేసిన కామెంట్లు ఇందుకు బలం చేకూర్చుతున్నాయి. మరోపక్క కాకతీయులు నిర్మించిన చారిత్రాత్మక గొలుసుకట్టు చెరువులను చెరబట్టి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్లు ఎక్కించాల్సిందే అని నగర ప్రజల నుంచి డిమాండ్ బలంగా వినిపిస్తోంది. - అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- హైడ్రా తరహాలో వాడ్రా కావాలంటున్న వరంగల్ నగరవాసులు
- ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు
- త్వరలో కార్యరూపం దాల్చే ఛాన్స్ ఉన్నట్లు ఎమ్మెల్యే నాయిని కామెంట్స్
- చెరువుల ఎఫ్టీఎల్ పరిధిలో ఇప్పటికే వేలకొద్ది నిర్మాణాలు
- 350 పైచిలుకు మందికి గతంలోనే నోటీసులు
- కేవలం 127 కట్టడాలు మాత్రమే కూల్చివేత
- తాజా పరిణామాలతో అక్రమ కట్టడం దారుల వెన్నులో వణుకు
- చారిత్రక గొలుసుకట్టు చెరువులను కాపాడాలంటున్న ఓరుగల్లు వాసులు

02

విచారణకు హాజరైన కేటీఆర్..

05

- మహిళా కమిషన్ ఎదుట ఉద్రిక్తత
- కేటీఆర్ వాహనాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ మహిళా నేతల యత్నం
- ప్రతిఘటించిన బీఆర్ఎస్ మహిళా నేతలు

ఎమ్మెల్యే పల్లాపై భూకబ్జా కేసు

05

బఫర్ జోన్ లో అనురాగ్ యూనివర్సిటీ నిర్మించారని ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు